క్లుప్తంగా

కోదాడ ఎంపీడీఓగా ఇస్సాక్ హుస్సేన్

కోదాడరూరల్ : కోదాడ ఎంపీడీఓగా ఎండీ.ఇస్సాక్ హుస్సేన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మేళ్లచెరువు ఎంపీడీఓగా పనిచేస్తున్న ఆయన గత సార్వత్రిక ఎన్నికల సమయంలో బదిలీల్లో భాగంగా నాగర్‌కర్నూలు జిల్లా చారగొండకు బదిలీ అయ్యారు. ప్రభుత్వం బదిలీ అయిన వారిని పాత జిల్లాలకు పంపిస్తుండటంతో ఆయన కోదాడలో విధుల్లో చేరారు.

అధ్యాపకురాలి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న జూనియర్ అధ్యాపకురాలి (జంతుశాస్త్రం) పోస్టుకు ఈ నెల 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన పని చేసేందుకు ఎమ్మెస్సీలో సంబంధిత సబ్జెక్టు చదివి, బీఈడీ కూడా పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని ఆమె తెలిపారు. దరఖాస్తులను గురుకుల కళాశాలలో ఇవ్వాలని ఆమె తెలిపారు.

చెట్ల తొలగింపునకు అనుమతి తప్పనిసరి

హుజూర్‌నగర్ : చెట్ల తొలగింపునకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని అటవీ క్షేత్ర అధికారి ఆనంద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని కా ర్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెట్ల యజమానులు కూడా చెట్ల తొలగింపునకు, వాటి తరలింపునకు అధికారుల అనుమతి తీసుకోవాలని అన్నారు. అనుమతి లేకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం ఫ్రైడే- డ్రైడేలో భాగంగా పట్టణంలోని రెండవ వార్డులో రోడ్ల వెంట పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగించారు. మురుగు కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. ట్రేడ్ లైసెన్స్‌లను ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు ఆఫీసర్లు, మహిళా సంఘాల నాయకురాళ్లు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలి

గరిడేపల్లి : విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందించాలని ఎంఈఓ చత్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం, తుంబాయిగడ్డ ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ సూచనల ప్రకారం ఆగస్టు 15వరకు విద్యార్థులు చదవడం, రాయటం, గణితంలో చతుర్విధ ప్రక్రియలలో సామర్థ్యాలు సాధించేలా చూడాలని సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలి పారు. అనంతరం ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ర మేష్, ఇందిరా, నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయాలి

గరిడేపల్లి : నాగార్జునసాగర్ ఆయకట్టుకు సాగునీరు విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయకట్టులో రైతులు నార్లు పోసుకొని నాట్లకు సిద్ధంగా ఉన్నారని, అనేకమంది రైతులు వెదజల్లడం, డ్రమ్‌సీడర్ పద్ధతిలో సాగు చేసి 20 రోజులు అవుతుందని వారందరూ నీటి తడికోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అప్పయ్య, రైతు సంఘం నాయకులు కుందూరు వెంకట్‌రెడ్డి, అంబటి వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, పంగ గోవిందు, బక్కయ్య, ఈదయ్య, నందిపాటి కాశయ్య, కోటయ్య, సైదిరెడ్డి, గోవింద్‌రెడ్డి, కేతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

నడిగూడెం : సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌కె.లతీఫ్ బాబు, కొరట్ల ప్రసాద్, శ్రీరాముల వెంకన్న, లింగయ్య, పాల్గొన్నారు.

బేతవోలులో ప్రత్యక్షమైన.. హత్య కేసు నిందితులు !

చిలుకూరు: హైదరాబాద్‌లోని మలక్‌పేటలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చందునాయక్‌ను హత్య చేసిన నిందితులు పరారీలో ఉండగా.. గురువారం రాత్రి వారు చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వచ్చినట్లుగా తెలిసింది. సమాచారం తెలుసుకున్న మలక్‌పేట పోలీసులు స్థానిక పోలీసుల సహాయంతో బేతవోలుకు రాగా అప్పటికే వారు పరారయ్యారు. నిందితుల బంధువులను ప్రశ్నించగా.. తమకు బంధువులు అవుతారని, సాధారణంగా వచ్చి వెళ్లారని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి వైపు వెళ్లినట్లు తెలిసింది.

నిర్లక్ష్యపు వెలుగులు !

కోదాడ : కోదాడ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి పట్టణంలోని నయానగర్‌లో రేయింబవళ్లు వెలుగుతున్న వీధిలైట్లే నిదర్శనంగా నిలుస్తున్నాయి. నయానగర్ బ్రిలియంట్ స్కూల్ బజార్‌లో వీధి దీపాలు పగలు కూడా వెలుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయగా అనేక రోజుల తర్వాత స్పందించిన మున్సిపల్ అధికారులు ఆ ప్రాంతంలో వీధి దీపాలు అసలే వెలగకుండా చేశారు. దీంతో వీధి మొత్తం రాత్రి వేళలో చీకటిమయంగా మారింది. దీంతో ఇటీవల ఆ వీధివాసులు మరోసారి ఫిర్యాదు చేయడంతో వీధి దీపాలను రేయింబవళ్లు వెలిగేలా చేశారు. ఇంకా విచిత్రమేమిటంటే ఇక్కడ ఒకే స్తంభానికి మున్సిపాలిటీ అధికారులు మూడు లైట్లు ఏర్పాటు చేశారు. మరోచోట వీధిలైటు ఏర్పాటును అసలే మర్చిపోయారు. ఈవిషయమై కోదాడ మున్సిపాలిటీ డీఈని వివరణ కోరగా త్వరలో సెన్సార్ ఏర్పాటు చేసి వీధి దీపాలు పగలు వెలగకుండా రాత్రి మాత్రమే వెలిగేలా చూస్తామని చెప్పారు.


బ్రిలియంట్ స్కూల్ బజార్‌లో పగలు వెలుగుతున్న వీధిదీపాలు

మట్టి టిప్పర్ల రాకపోకలు.. దుమ్ముతో ఇబ్బందులు

నడిగూడెం : నడిగూడెం మండల కేంద్రం నుంచి ఖమ్మం జిల్లా మందడినర్సయ్యగూడెంకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రహదారి పనులకు మునగాల మండలం నుంచి టిప్పర్లలో మట్టిని నడిగూడెం మీదుగా తరలిస్తున్నారు. దీంతో నడిగూడెంలోని ప్రధాన రహదారిలో దుమ్ము లేస్తుండడంతో ప్రజలు, రహదారి వెంట ఉన్న దుకాణాల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారిపై నీటిని చల్లాలని మానవ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ పందిటి క్రాంతి కోరారు.


నడిగూడెంలో మట్టి టిప్పర్ వెళ్తుండడంతో లేచిన దుమ్ము

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

హుజూర్‌నగర్ : చింతలపాలెం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దేవిరెడ్డి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇంద్రారెడ్డి, రంగాచారి, నాగార్జునరెడ్డి, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సమస్యలపై మంత్రి ఉత్తమ్‌కు వినతి..

పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో నెలకొన్న వివిధ సమస్యలపై మంత్రి ఉత్తమ్‌కు శుక్రవారం సీపీఎం నాయకులు వినతిపత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, హుస్సేన్, డి.బ్రహ్మం, వి.సైదులు, తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో మంత్రి ఉత్తమ్

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ : స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కోదాడలోని కాశీనాథం పంక్షన్ హాల్‌లో జరిగిన ఇందిరా మహిళ శక్తి సంబురాలు -2025లో వారు పాల్గొని మాట్లాడారు. స్వయం సహక సంఘాల మహిళలకు కోళ్లఫారాలు, సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంక్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం రుణాలనందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం రూ.64 లక్షల రుణాన్ని అందిస్తుందని తెలిపారు. త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆరు మండలాలలకు చెందిన సంఘాలకు రూ. 32 కోట్ల రుణాలు, రూ.12.99 కోట్ల వడ్డీ రాయితీని వారు అందజేశారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు..

కోదాడ నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులను అందించామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. శుక్రవారం కోదాడలోని డేగ బాబు ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్‌తో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఇబ్బందుల్లో ఉన్నవారు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పద్మావతి కోరారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 260 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 85 లక్షల 36 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను ఆమె పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి చీర, సారె సమర్పించారు.


కోదాడరూరల్ : నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

జీవాలపెంపకందారులు బలోపేతం కావాలి

కోదాడరూరల్ : జీవాల పెంపకందారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో నట్టల నివారణ మందుల పంపిణీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని 2.50 లక్షల గొర్రెలు, మేకలకు ఈ నట్టల నివారణ మందు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా నట్టల నివారణ మందుల పంపిణీ నిలిచిపోయినా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని కోదాడ నియోజకవర్గంలో జీవాలకు నట్టల నివారణ మందులు అందేవిధంగా ప్రత్యేక నిధులు విడుదల చేయడం సంతోషకరమన్నారు. కాగా, పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన పశు ఔషధ బ్యాంకుకు ఉచితంగా కాల్షియాన్ని అందజేస్తున్న బాలాజీనగర్‌కు చెందిన దాత పుట్టిగంటి రవికిరణ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరపతమ్మ సుధీర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, ఎస్‌కె.బషీర్, ఏర్నేని వెంకటరత్నం బాబు, ముత్తవరపు పాండురంగారావు, ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, పశు వైద్య సిబ్బంది ఉన్నారు.


కోదాడ : మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

గోరింటాకు వేడుక


గరిడేపల్లిలోని గుండాలమ్మ దేవాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం మహిళలు గోరింటాకు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆషాఢమాసంలో ఆడపిల్లలు, మహిళలు గోరింటాకు పెట్టుకోవడం సంప్రదాయమని ఈ సందర్భంగా వారు తెలిపారు. – గరిడేపల్లి

జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు


హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నాయకులు

హుజూర్‌నగర్ : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం హుజూర్‌నగర్‌లో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద అమరవీరుల స్థూపం సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమాలలో నాయకులు డాక్టర్ కేఎల్ఎన్ రెడ్డి, అబ్దుల్ నబీ, ఎస్.భాస్కర్ రెడ్డి, అన్నెం శిరీష కొండారెడ్డి, గుజ్జుల సుజాత అంజిరెడ్డి, కీత జయమ్మ ధనమూర్తి, గల్లా సైదులు, అద్దంకి సైదీశ్వరరావు, షేక్ అలీ, పల్లె నాగిరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ఆర్.శంబిరెడ్డి, ఆర్.రాము, పి.నరసింహారావు, ఎస్.మట్టారెడ్డి, టి.బిక్షం పాల్గొన్నారు.

ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో..

ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించారు. అనాథ, వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. నాయకులు ముల్కపల్లి రాంబాబు, దొడ్డ నరసింహారావు, నగేష్ రాథోడ్, పచ్చిపాల ఉపేందర్, కోలా శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో జగదీష్‌రెడ్డిది చెరగని ముద్ర

గరిడేపల్లి : ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిలో మలిదశ తెలంగాణ ఉద్యమనేత మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిది చెరగని ముద్ర వేశారని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల గుగులోతు కృష్ణ నాయక్, కడియం వెంకట్‌రెడ్డి, పెండెం వీరయ్యగౌడ్, మాశెట్టి శ్రీహరి, స్వప్న, ఇసాక్, సుధీర్, నాగిరెడ్డి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మోతె : మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మోతెలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు నూకల యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వరి నారుమడిలో హెచ్‌డీటీ జీజేఆర్ అనే ఆకృతిలో వరి నారు తీసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

నేరేడుచర్ల : మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నేరేడుచర్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీలు ఉన్నారు.

పాలకవీడు : మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పాలకవీడులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కె.అంజిరెడ్డి కేక్ కట్ చేశారు. యువజన నాయకుడు పెరుమాళ్ల సతీష్ ఆధ్వర్యంలో కృష్ణానదిలో బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగురవేసి జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు.


పాలకవీడు : కృష్ణానదిలో బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగురవేస్తున్న జగదీష్‌రెడ్డి అభిమానులు


గరిడేపల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

దొడ్డా నారాయణరావు గొప్ప నాయకుడు

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన మండలి ఛైర్మన్ గుత్తా

చిలుకూరు: స్వాతంత్య్ర సమరయోధుడు, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు గొప్ప నాయకుడని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిలుకూరులోని దొడ్డా నారాయణరావు నివాసంలో ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డా నారాయణరావు ప్రజాప్రతినిధిగా, సీపీఐ నాయకుడిగా, తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. అనంతరం నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, దొడ్డా కుటుంబ సభ్యులు దొడ్డా సురేష్, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డా చిత్రపటానికి నివాళులర్పించిన జానారెడ్డి

దొడ్డా నారాయణరావు చిత్రపటం వద్ద మాజీ మంత్రి కె.జానారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ దొడ్డా జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడిన మహనీయుడని కొనియాడారు. నారాయణరావు మరణం తనకు చాలా బాధ కలిగించిందని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్, సీపీఐ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.


దొడ్డా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఉత్తమ్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా

దొడ్డా జీవితం ఆదర్శణీయం : మంత్రి తుమ్మల

చిలుకూరు: స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు జీవితం నేటి తరానికి ఆదర్శణీయమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం చిలుకూరులో దొడ్డా నారాయణరావు నివాసంలో ఆయన చిత్రపటానికి తుమ్మల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దొడ్డా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దొడ్డా నారాయణరావు ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయళ్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పువ్వాడ దుర్గాప్రసాద్, డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


దొడ్డా నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


దొడ్డా నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, తదితరులు

పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

హుజూర్‌నగర్ : హౌసింగ్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. హుజూర్‌నగర్‌లోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న హౌసింగ్ కాలనీని శుక్రవారం ఆయన పరిశీలించి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లు, విద్యుత్, నీటి వసతిని త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని హౌసింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ సిద్ధార్థ, డిప్యూటీ ఈఈ జంగయ్య, ఏఈ సాయిరాం, వర్క్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలు కలిగి ఉండాలి

హుజూర్‌నగర్ : కాలేజీ స్థాయిలోనే విద్యార్థులు నైపుణ్యాలు కలిగి ఉండాలని, పోటీ పరీక్షలకు సిద్ధపడి చదవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం సైన్స్ క్లాసులోకి వెళ్లి సైన్స్‌లో ఎలక్ట్రానిక్స్ సబ్జెక్టుపై విద్యార్థులకు బోధించారు. పారడే మొదటి సూత్రం చెప్పాలని వనజ అనే విద్యార్థిని ప్రశ్నించగా ఆ విద్యార్థిని సరైన సమాధానం చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మిస్తున్న కాలేజీ భవనాన్ని పరిశీలించారు. బిహార్ నుంచి వచ్చిన కూలీల పిల్లలు అక్కడ ఉండడం చూసి వారిని పనివద్దకు తీసుకురావొద్దని అంగన్‌వాడీ సెంటర్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.


హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

గరిడేపల్లి : సాంఘిక సంక్షేమ హాస్టల్‌లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్యాంసుందర్ సూచించారు. శుక్రవారం మండలంలోని గడ్డిపల్లి సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌ను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు ఆహారాన్ని ఎప్పటికప్పుడు వేడిగావండి పెట్టాలని, హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూ చించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో రూమ్‌లు సరిపోవట్లేవని ఆయనకు తెలపడంతో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అదనంగా మరో కుక్‌ను అలాట్ చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం గడ్డిపల్లి, మర్రి కుంట నర్సరీలను పరిశీలించి, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి సైదా నాయక్, హాస్టల్ వార్డెన్ వరప్రసాద్, నర్సరీ సిబ్బంది పురుషోత్తం పాల్గొన్నారు.

మా పొలాల్లో మట్టి తీయొద్దు

హుజూర్‌నగర్ : మండలంలోని వేపలసింగారం నుంచి కందిబండ వరకు చేపట్టిన రహదారి పనులను శుక్రవారం రైతులు అడ్డుకున్నారు. వేపలసింగారం గ్రామం నుంచి కందిబండ వరకు ప్రభుత్వం ఇటీవల రోడ్డు మంజూరు చేసింది. ఈ రోడ్డు పనులను మొదలుపెట్టిన కాంట్రాక్టర్ రోడ్డు పక్కనున్న రైతుల భూముల్లో పెద్ద గుంటలు పెట్టి మట్టిని రోడ్డుకు పోస్తున్నారు. దీంతో రైతులు ఆ రోడ్డు పనులను అడ్డుకున్నారు. తమ పొలాల నుంచి మట్టిని తీయవద్దని కోరారు. ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.

వికాస తరంగణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హుజూర్‌నగర్ : పట్టణంలోని టౌన్ హాల్‌లో శుక్రవారం వికాస తరంగణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఖమ్మంకు చెందిన తలసేమియా, సికిల్ సొసైటీ వారు దాదాపు 40 మంది దాతల నుంచి రక్తం సేకరించారు. కార్యక్రమంలో స్థానిక వికాస తరంగిణి అధ్యక్షురాలు కొత్త కళావతి, టి.సుజాత, వి.పద్మావతి, కె.సోమలక్ష్మి, జి.భారతమ్మ, కె.స్వామి, కళావతి, ఆర్ .వెంకటలక్ష్మి, వి.నాగేశ్వరరావు, ఇందిర, రామకృష్ణ, ప్రసాద్, పి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న యువకులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం పెన్‌పహాడ్ మండలం తంగెళ్లగూడెం గ్రామానికి చెందిన చందా మల్సూర్ కుమారుడు చందా మధు పుట్టినరోజును పురస్కరించుకొని వృద్ధులు, అనాథలు, మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఇన్‌చార్జ్ వాచేపల్లి జ్యోతి, మధు మిత్రబృందం చందా సైదాబాబు, చందా సంజీవన్, సంగిశెట్టి మహేష్, చింతకాయల నాగరాజు, దుప్పతల భూషణ్ పాల్గొన్నారు.


లింగమంతుల ఆలయం అభివృద్ధికి నిధులివ్వాలని వినతి

కోదాడ : పట్టణంలోని లింగమంతుల దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని కోదాడ నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం కోదాడలో ఎమ్మెల్యే పద్మావతికి యాదవ సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు ఈదుల కృష్ణయ్యయాదవ్ ఆధ్వర్యంలో వారు వినతిపత్రం అందజేశారు. కోదాడ పెద్దచెరువు సమీపంలో ఉన్న ఈ దేవాలయానికి అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు మంజూరు చేయాలని, ఆలయం అభివృద్ధి అయితే పట్టణ ప్రజలు సాయంత్రం అక్కడికి వచ్చి సేదతీరడానికి, ఆధ్యాత్మికతకు ఎంతో దోహదపడుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. గుండెల సూర్యనారాయణ, సైదిబాబు, బడేటి వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, గురవయ్య, సతీష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

నడిగూడెం : ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సిరిపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి కె. రేణుక కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం రైతు వేదికలో నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే 11 అంకెలతో కూడిన గుర్తింపు కార్డు వస్తుందని, దీంతో ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురం, వల్లాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి కళాజాత


కళాజాతలో మాట్లాడుతున్న లక్ష్మణ్

మునగాల : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని హరిజన కాలనీలో నిర్వహించిన సాంస్కృతిక సారథి కళాజాతలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలనే లక్ష్యంతో కళాజాత బృందం అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కళాకారుల బృందం సభ్యులు పాలకుర్తి శ్రీకాంత్, గంట భిక్షపతి, పల్లెల రాము, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, శంకర్, నాగలక్ష్మి, మంజుల, రాధ, మల్లమ్మ పాల్గొన్నారు.